ప్రజాశక్తి

బుధవారం 6 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నక్సల్స్ పేరుతో బెదిరింపులు

- ఓ డాక్టర్‌కి ఫోన్ చేసి.. రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

తాము అన్నలమని, నక్సలైట్లమని బెదిరించి ప్రముఖ వైద్యుడిని డబ్బులు డిమాండ్ చేసిన నిందితుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ వివరాలు వెల్లడించారు. చెరుకుపల్లి మండలం, గుల్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఈపూరి గణేష్ వద్ద డబ్బులు చాలా ఉన్నాయని, ఆయనను బెదిరిస్తే డబ్బులు సులభంగా సంపాదించ వచ్చునని కొంతమంది వ్యక్తులు పథకం వేశారు. ఆయన సెల్‌కు ఫోన్ చేసి.. తాము నక్సలైట్లమని బెదిరించారు. రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్‌కు అనుమానం రాకుండా ఏజెన్సీ ప్రాంతమైన విశాఖపట్నం జిల్లా, పాడేరు వెళ్లి వేరే సెల్ ఫోను మరియు సిమ్ కార్డ్ తీసుకొని.. దాని నుంచి ఫోన్లు చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారు. అనంతరం అనంతపురం జిల్లా వెళ్లి అక్కడ నుండి వేరే సిమ్ కార్డ్‌తో మరలా తాము అన్నలమని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. డాక్టర్ ఫిర్యాదు మేరకు నిఘా ఉంచిన చెరుకుపల్లి పోలీసులు నిందితులను చెరుకుపల్లి మండల పరిధిలోని ▶ 3లో

బాపట్ల డిఆర్‌ఒ బదిలీ

నూతన డిఆర్‌ఒగా ఎవిఎస్ఎన్.మూర్తి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల డీఆర్వో కె.లక్ష్మీశివజ్యోతి నెల్లూరు జిల్లాకు బదిలీ అయినట్లు బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లాకు డిఆర్వోగా ఎ.వి.ఎస్.ఎన్ మూర్తి నియమితులైనట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

పాలకపక్షంలో కొనసాగుతున్న అనిశ్చితి

- బాలినేనికి జిల్లా బాధ్యతలపై ఎటూతేల్చని అధిష్టానం
- కోఆర్డినేటర్ పర్యటన వాయిదా పడటంతోనూ సందిగ్ధం
- వైవి జిల్లా రాకపైనా పార్టీ వర్గాల్లో చర్చ..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పాలకపక్షంలో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. జిల్లా నేతల మధ్య సమన్వయం కనిపించడం లేదు. అందరిలోనూ నిర్వేదం కనిపిస్తోంది. అందుకు జిల్లా సీనియర్ నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి జిల్లా బాధ్యతలపై అధిష్టానం ఎటూ తేల్చకపోవడమే కారణం. ఆయన కూడా రెండు నెలలుగా కేవలం నియోజకవర్గానికే పరిమితమయ్యారు. పార్టీలో తనకు ఇస్తున్న ప్రాధాన్యతలపై ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ అయోమయ పరిస్థితినే కొనసాగిస్తున్నాయి. బాలినేని భవిత్యవ్యంపైనే తర్జనభర్జనలు జరిగేలా చేశాయి. అయితే పలుమార్లు సిఎం జగన్‌ను కూడా బాలినేని కలిశారు. ఆయన డిమాండ్లపై సిఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నారన్నదీ స్పష్టత లేదు. దీంతో ఆయన కూడా పార్టీలో ముభావంగానే కొనసాగుతున్నారనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం తన నియోజకవర్గానికే పరిమితం కావడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నేతలతోనూ ఆయన పూర్తి స్వేచ్ఛగా పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదు.

ఇక టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి రెండ్రోజుల క్రితం జిల్లాకు వచ్చి వెళ్లారు. ఆయన రాకపైనా పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆయన కుమారుడు విక్రాంత్‌రెడ్డిని పార్లమెంట్ బరిలో దింపాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ వ్యవహారం ఇటీవల పెద్ద చర్చకు తావిచ్చింది. అయితే పార్ల మెంటు నుంచి మాగుంట శ్రీనివాసులరెడ్డి, అసెంబ్లీకి తాను పోటీ చేస్తామని బాలినేని పదేపదే చెబుతున్నారు. ఇవి కూడా పార్టీలో ముఖ్య నేతల మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. కీలక నేతల మధ్య సమన్వయం లేదని తేటతెల్లమవుతోంది. జిల్లాలో రాజకీయ వ్యూహాలు పదునెక్కుతున్నాయి. బాలినేని మరోవైపు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎంపీ మాగుంటతో ఆయన కలిసి రాజకీయ వ్యూహన్ని నడుపుతున్నారు. ఇక్కడ ఒకరికొకరు అండదండగా ఉండాలనే ఆలోచనలో ఉన్నారు. మాగుంట కుటుంబం లిక్కర్ కేసుల నేపథ్యంలో బాలినేని గట్టిగానే స్పందించారు. పార్టీ నుంచి మాగుంటకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. ఇద్దరం కలిస్తేనే ఎప్పటిలాగే గట్టిపోటీని ఇవ్వగలమనే సంకేతాలు పార్టీకి ఇస్తున్నారు. ఒంగోలు పార్లమెంటు టిక్కెట్టు మాగుంటకే ఇవ్వాలనే పట్టుదలతోనే బాలినేని ఉన్నారు. తన బావమరిదికి చెక్ పెట్టేందుకు అవసరమైతే సిఎం జగన్‌తోనే అమీతుమీ తేల్చుకునేందుకు కూడా వెనుకాడేలా కనిపించడం లేదనే చర్చ సాగుతోంది. ఇక వైవి కూడా తన వ్యూహంలోనే ఉన్నారు. ఆయన జిల్లాలో ఎటువంటి ప్రత్యక్ష కార్యాచరణ లేక పోయినా సిఎం ఇంటి నుంచే వ్యవహారాలు నడుపుతున్నారు. తన కుమారుడిని ఈ ఎన్నికల్లో పోటీ చేయించాలనే గట్టి ఆలోచనలోనే ఉన్నారు. అందుకు తన ప్రతిపాదనను సిఎం జగన్ వద్ద ఉంచారు. తన కుమారుడు విక్రాంత్‌రెడ్డిని ఈ ఎన్నికల్లోనే రాజకీయ అరంగేట్రం చేయించాలని నిర్ణయించారు. అందుకు ఒంగోలు పార్లమెంటునే ఇప్పటి వరకూ ఎంచుకున్నారు. సిఎం నిర్ణయంపైనే విక్రాంత్‌రెడ్డి పోటీ విషయం ఆధారపడింది. అయితే ఇక్కడ బాలినేని వ్యతిరేకిస్తున్నందున పార్టీలో గందరగోళం నెలకొంది. వారి రెండు కుటుంబాల మధ్య రాజకీయ వైరం ముందుకు వచ్చింది. ఇక జిల్లా నేతలు కూడా ఎక్కువశాతం మంది ఇప్పుడు టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. బాలినేనితో విభేదించే కొందరు నేతలు ఇటీవల వైవికి దగ్గరయ్యారనే చర్చ సాగుతోంది. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా వైవికి అనుకూలంగా ఎల్లో మీడియా అంటూ స్పందించారు. ఏదేమైనా వైవికి కూడా జిల్లాలో నేతల గణం పెరుగుతోందా? అనే చర్చ కూడా లేకపోలేదు. బాలినేని మాత్రం ▶ 3లో

గర్భిణీపై కోరిక..తీరే మార్గం లేక..

- ఆమె కుమారుడిని హత్య చేసిన కిరాతకుడు
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి మల్లికార్జున్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇంటర్ వరకూ చదివి జులాయిగా తిరుగుతూ.. ఓ గర్భిణీపై కోరిక పెంచుకున్న ఓ యువకుడు.. అతి కిరాతకమైన దారుణానికి ఒడిగట్టాడు. కోరిక తీరే మార్గం లేక ఆమె కుమారుడైన 16 నెలల బాలుడిని కిడ్నాప్ చేసి ప్రాణాలు తీశాడు. ఏమీ తెలియనట్లుగా నటించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి.. నిందితుడిని అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ మల్లికార్జున మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

సిఎస్‌పురం మండలం, చింతలపాలెం ఎస్సీ కాలనీకి చెందిన కెజియాకు అదే గ్రామానికి చెందిన మైలారి శామ్యూల్‌తో 2021లో వివాహమైంది. వీరికి ఒక బాబు పుట్టాడు. శామ్యూల్ వృత్తిరీత్యా బేల్దారీ పనులు నిమిత్తం తిరుపతికి వెళ్లారు. కెజియా ప్రస్తుతం గర్భవతిగా ఉన్నందున తన కుమారుడు సాత్విక్ సాలోం (16 నెలలు), తన అత్త తిరుపాలమ్మతో కలిసి ఇక్కడే ఉంటోంది. ఈ క్రమంలో గత నెల 30న ఎప్పటిలాగే భోజనం చేసి.. రాత్రి పూట రెండు మంచాలు వేసుకొని ఇంటి వరండాలో పడుకున్నారు. ఒక మంచం మీద కెజియా, మరో మంచం మీద అత్త, బాలుడు పడుకున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో మంచంమీద పిల్లాడు కనిపించ లేదు. భర్తకు కెజియా ఫోన్ చేసి పిల్లవాడు కని పించడం లేదని చెప్పింది. వెంటనే కెజియా కుటుంబ సభ్యులతో కలిసి సిఎస్‌పురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. అయినా కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల మూడున బాలుడి మృతదేహాన్ని చింతలపాలెంకి చెందిన పెనుబాక పిచ్చమ్మ పొలంలో సగం కుళ్లిపోయిన స్థితిలో కనుగొన్నారు. ఈ దారుణానికి పాల్పడింది అదే కాలనీకి చెందిన మైలారి అమర్‌గా పోలీసులు విచారణలో గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఇతను కనిగిరిలో ఇంటర్ మొదటి సంవత్సరం వరకూ చదివి ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. తన సెల్‌ఫోన్‌లో నిత్యం నగ్నచిత్రాలు చూస్తూ అదే కాలనీలో ఉండే కెజియాపై కోరిక పెంచుకున్నాడు. ఆమెకు తెలియజేయడానికి ధైర్యం లేక మదనపడుతూ ఉండేవాడని పోలీసులు దర్యాప్తులో తేలింది. మత్తు కోసం పెట్రోలు వాసన పీల్చేవాడని, అదే మత్తుతో బాలుడు సాత్విక్‌ను కిడ్నాప్ చేశాడు. నిద్రిస్తున్న బాలుడిని కిడ్నాప్ చేసి పొలంలోకి ఎత్తుకెళ్లాడు. ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అక్కడున్న సజ్జ పొట్టులో కప్పేశాడు. ఏమీ తెలియనట్లుగా ఇంటికి వచ్చి బాలుడి కోసం వెతుకులాట ప్రారంభించాడని పోలీసులు తెలిపారు. అన్ని కోణాల్లో కేసును విచారించిన పోలీసులు అమర్‌ను అరెస్టు చేశారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన జిల్లా క్రైం అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి డిఎస్పీ ఆర్ రామరాజు, పామూరు సిఐ కె.శ్రీనివాసరావు, కనిగిరి సిఐ రామకృష్ణారెడ్డి, సిఎస్‌పురం ఎస్ఐ అనిల్‌ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ మల్లికార్జున అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులతో మంత్రి సురేష్

భావిభారత నిర్మాణంలో

గురువులదే కీలకపాత్ర

- మంత్రి సురేష్ • ఘనంగా గురు పూజోత్సవం

8లో

బాపట్లలో నిరసన తెలుపుతున్న విఒఎలు

విఒఎల సమస్యలు పరిష్కరించండి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి • పీడీ కార్యాలయం వద్ద ధర్నా

8లో

ఏలూరి లక్ష్మీదేవి పేరుతో చారిటబుల్ ట్రస్ట్

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి ముఖ్య నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తన మాతృమూర్తి లక్ష్మిదేవి పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం వెల్లడించారు. ఏలూరి లక్ష్మిదేవి వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అభినందించారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No.05/2016

వేముల నాగేశ్వరావు ...... పిటిషనర్

వర్సెస్

చిన్ని శ్రీహరి వగైరాలు ...... రెస్పాండెంట్స్

TO :

R71,

పిట్టల సుశీలమ్మ W/o పిట్టల వెంకటేశ్వర్లు,
బ్రహ్మంగారి గుడి వెనుక, భవాని సెంటర్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ పిటీషన్ లో పిటిషనర్ మీకు ఎన్ని మార్లు నోటీసు పంపించినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 21-9-2023 కి వేసియున్నారు. ఆరోజు ఉదయం గం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ వకీల్ ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

అద్దంకి **కరి రామకృష్ణారావు B.A, L.L.B**
04-9-23 **పిటిషనర్ తరపు అడ్వకేట్, అద్దంకి**
CELL NO : 9849235720

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఈ.పి.నెం.11/2020

ఇన్

ఓఎస్.నెం.478/2018

ఆలమూరి జయమారుతిరెడ్డి
అలియాస్ ఆలమూరి వీర జయ మారుతిరెడ్డి
బోయపాటి రాంప్రసాదు...డిహెచ్ఆర్/పిటిషనర్/వాది

వర్సెస్

వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి..జెడిఆర్/రెస్పాండెంట్/ప్రతివాది

టు,

జెడిఆర్/రెస్పాండెంట్/ప్రతివాది చిరునామా:

వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తండ్రి పిచ్చిరెడ్డి,
ఇంటి నెం.12, బావపురం గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని జెడిఆర్/రెస్పాండెంట్/ప్రతివాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 20.09.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలుంటే తెలుపు కొనవలయును. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు **శ్రీ డి.సిద్దయ్య**
తేది:05-09-2023 **డిహెచ్ఆర్/పిటిషనర్/ వాది తరపు అడ్వకేట్,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**8897214930**

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 642/2022

పావులూరి నాగేశ్వరరావు .... వాది

వర్సెస్

చెరుకూరి మధుసూదనరావు .... ప్రతివాది

To

చెరుకూరి మధుసూదన రావు
తండ్రి రఘురామయ్య,
నివాసం. హౌస్ నెంబర్ 230 గద్దలగుంట,
ఒంగోలు, అనువారికి

వాది పై నెంబరు న దావా పరిహారములు రాబట్టు కొనుటకు మీపై దావా చేయగా మీకు దావా నోటీసు నిమిత్తం తేదీ 26.09.2023 న ఉదయం 10:30 కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ అక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు

తేది : 05-09-2023 **ఇట్లు**

ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర
అడ్వకేట్స్
సీతారాంపురం,ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.110/2023

షేక్.షఫియుద్దీన్. ..... వాది

వర్సెస్

షేక్.సుబాని .....ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా:

షేక్.సుబాని తండ్రి షేక్.రసూల్
వయస్సు :36సం॥లు, వ్యాపారం, ముస్లిం
గుడిమెట్ట గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి పరిహారం నిమిత్తం దావా దాఖలు చేసి యున్నాడు. ప్రతివాదికి నోటీసు అనేక పర్యాయములు పంపగా వాటిని తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా పిటిషన్ యొక్క నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ నోటీసు జారి అగు నిమిత్తం వాయిదా తేది:11.09.2023వ తేది యున్నది. సదరు తేదిన ఉదయం 10:30ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొవలెయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు **శ్రీ పరదేశి నిరంజన్‌కుమార్**
తేది:05-09-2023 **వాది తరుపు అడ్వకేట్,**
గిద్దలూరు.
సెల్ నెం.**9849808651**

KANIGIRI MUNICIPALITY

E-Procurement Tender Notice Ros. No. 275/15th FC/EI, Dt. 05.09.2023

(1) NIT. No. 38/2023-24 to 45/2023-24-8 Works (15th FC).
(2) 46/2023-24 TO 55/2023-24-10 Works (GGMP) &
(3) 56/2023-24 to 58/2023-24-4 Works (General Fund) &
(4) 59/2023-24 (MPLADS)
15th FC Grant Rs. 36.62 Lakhs, Gadapa Gadapaku Mana Prabhutvam (GGMP) Rs. 47.37 Lakhs & General Fund Rs. 8.10 Lakhs and MPLADS Rs. 15.00 Lakhs Total:: Rs. 107.09 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.speprocument.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality Kannigiri, Andhra Pradesh

Ph: 9440418982

Sd/- XXXXXXXX
Commissioner,
Kanigiri Municipality

పాస్‌పోర్ట్ పోయినది.

నా సొంత పనుల నిమిత్తం, మా స్వగ్రామమైన కొండ మంజులూరు నుండి, మేదరమెట్ల గ్రామానికి తేది 2-9-23 శనివారం ఆటోలో వెళు తుండగా, నా హ్యాండ్ బ్యాగ్ పోయినది. అందులో ఉన్న నా పాస్ పోర్ట్ కూడా పోయినది. నా పాస్ పోర్ట్ నెం Y5669326. నాహ్యాండ్ బ్యాగ్ మరియు నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేసి, నాకు సహాయపడవలసిందిగా కోరుతున్నాను.

బొప్పూడి పద్మ.
భర్త పూర్ణచంద్రరావు.
కొండ మంజులూరు (గ్రామం).
జె. పంగులూరు (మండలం).
బాపట్ల (జిల్లా).
సెల్ నెంబర్ : **8247360331**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 113/2023

మారం వెంకట రామిరెడ్డి ....వాది

వర్సస్

పార్శ రంగనాయకులు ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

పార్శ రంగనాయకులు తండ్రి రంగయ్య,
వయస్సు 56 సంవత్సరాలు, హిందూ,
వ్యాపారం, అంకాళమ్మ వీధి,
గిద్దలూరు పట్టణం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 06-09-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ 05-09-2023 **ఇట్లు**

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
శ్రీ బి.డి గిరి.
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.169/2023

ఇన్

ఓఎస్ నెం.110/2023

షేక్.షఫియుద్దీన్ ..... పిటిషనర్/వాది

వర్సెస్

షేక్.సుబాని ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

రెస్పాండెంట్ చిరునామా:

షేక్.సుబాని తండ్రి షేక్.రసూల్
వయస్సు :36సం॥లు, వ్యాపారం, ముస్లిం
గుడిమెట్ట గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లోని పిటిషనర్/వాది పిటీషన్ పరిహారం నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి రెస్పాండెంట్స్ మరియు ప్రతివాదికి నోటీసులు పంపగా వాటిని తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా పిటిషన్ యొక్క నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ నోటీసులు జారీ అగు నిమిత్తము వాయిదా తేది:11.09.2023వ తేది యున్నది. సదరు తేదిన ఉదయం 10:30ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలుతెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

గిద్దలూరు **శ్రీ పరదేశి నిరంజన్‌కుమార్**
తేది:05-09-2023 **పిటిషనర్/వాది తరపు**
అడ్వకేట్, గిద్దలూరు.
సెల్ నెం.**9849808651**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వారి కోర్టు,ఒంగోలు

GWOP No : 20/2023

(IN THE MATTER OF ALIENAITON OF PROPERTY BY GUARDIAN FOR THE MINORS SEELAM JAYA LAKSHMI MADHURI, AGED ABOUT 15 YEARS AND SEELAM JAYA SAI SURYA, AGED ABOUT 15 YEARS)

Between

శీలం వెంకటేశ్వర వరప్రసాద్ ...పిటిషనర్

మరియు

గోరంట్ల లక్ష్మణదాస్ ....రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై నెంబర్ గార్డియన్ ఓ.పి లో పిటిషనరు, మైనర్లు అయినటువంటి శీలం జయలక్ష్మి మాధురి,మరియు శీలం జయ సాయి సూర్యకి షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఉన్నటువంటి ఒక్కొక్కరికి 1/3 rd వంతుని అమ్ముటకు పై కోర్టు వారి యొక్క అనుమతి కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటిషనరు గార్డియన్ ఓపి దాఖలు చేసి ఉన్నారు శీలం జయలక్ష్మి మాధురి మరియు శ్రీలం జయ సాయి సూర్య యొక్క ఒక్కొక్కరికి 1/3 rd వంతుని శీలం వెంకటేశ్వర వర ప్రసాద్ అమ్ముటకు ఎవరికైననూ ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తేదీ 29-09-2023 న ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని తమ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల పై కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు

తేది : 05-09-2023 **ఇట్లు**

బండారు లక్ష్మీనారాయణరావు
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 110/2022

in

O.S. No.147/2010

Between

వాసిపల్లి అంజనరెడ్డి ...Decree Holder/వాది

వర్సెస్

పుట్లూరి బ్రహ్మయ్య మరియు ఇతరులు
..Judgment Debtors/ప్రతివాదులు

To

JDr.5. లింగిశెట్టి పావని **D/o** శ్రీనివాసరావు హిందూ 25 సంవత్సరములు, నివాసం ప్లాటు నెం. 303, శ్రావ్య రెసిడెన్సీ ప్రతిభ కాలేజీ ప్రక్కన, 1వ లైను.. ఎన్.జి.ఓ కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురు. కర్నూలు రోడ్డు, ఒంగోలు - 523002

JDr 6. లింగిశెట్టి రోహిత D/o శ్రీనివాసరావు హిందూ 23 సంవత్సరాలు నివాసం ప్లాట్ నెంబర్ 303, శ్రావ్య రెసిడెన్సి, ప్రతిభ కాలేజీ పక్కన, 1వ లైన్, ఎన్.జి.ఓ.కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురు,కర్నూలు రోడ్డు, ఒంగోలు 523002

పై నెంబరు కేసులో వాది అయిన వాసి పల్లి అంజనరెడ్డి, ప్రతివాదులు అయిన లింగిశెట్టి పావని, మరియు లింగిశెట్టి రోహిత గార్ల తల్లిగారైన లింగిశెట్టి శివజ్యోతి (డైడ్) గారిపై దావా దాఖలు చేయగా కోర్టువారు డిక్రీ మంజూరు చేసినారు. అట్టి డిక్రీ అమలు నిమిత్తం అమలు కొరకు పై నెంబరు ఇ. పి దాఖలు నాటికి సదరు శివజ్యోతిగారు. చనిపోయి నందున వారి వారసులు అయిన మీపై ఇపి దాఖలు చేసి పలు మార్లు మీకు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఉన్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. మీ హాజరు నిమిత్తం తేదీ 11-09-2023 వాయిదా వేసియున్నారు. మీరు స్వతహాగా గాని సంపూర్ణంగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పబడిన ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రతి ఉత్తరం చెప్పగలందులకు పై తేదీన ఉదయం 10.30 గంటలకు, కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ సమాధానాన్ని దాఖలు పరచవలెను. పై చెప్పబడ్డ దినము నందు మీరు హాజరు కాకుండా తప్పిపోయిన ఎడల మీ పరోక్షమందు సదరు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించటమగునని మీరు తెలుకోవలసినది.

వాయిదా తేదీ : 11-09-2023 **ఇట్లు**

పాలవల్లి సంజీవరెడ్డి
అడ్వకేట్,ఒంగోలు

పేపరు ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.430/2020

చీతిరాల సీతారామాంజనేయులు ...వాది

వర్సెస్

కోట హరి కుమార్ ..... ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా:

కోట హరికుమార్, తండ్రి నాగేశ్వరావు,
వయస్సు: 30సం॥లు, హిందు, వ్యాపారం,
కుమ్మరివారి స్ట్రీట్, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాది దావా పరిహారం రాగోరి మీపై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06.10.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు **శ్రీ డి.సిద్దయ్య**
తేది:05-09-2023 **వాది తరపు అడ్వకేట్,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**8897214930**

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు, ప్రకాశంజిల్లా.

APPEAL SUIT NO.71/2022

యల్లావుల కొండమ్మ ...అప్పిలెంట్

Vs

బండి వెంకటేశ్వర రెడ్డి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

To

1.బండి వెంకటేశ్వర రెడ్డి S/o సుబ్బయ్య,
2.బండి రమణా రెడ్డి S/o సుబ్బయ్య,
4.అన్నపురెడ్డి చిన సింగయ్య S/o వెంకటేశ్వర్లు
పై వారందరి నివాసం జాళ్ళపాలెం,
కొండెపి మండలం, ప్రకాశం జిల్లా.

అప్పిలెంట్ దాఖలు చేసిన పై అప్పిలలో రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు జారీ నిమిత్తం తేది 25.09.2023 న వాయిదా అయి ఉన్నది. పై తేదీన మీరు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు లో హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలసినది అలా కానీ యెడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియజేయడం అయినది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

నగరికంటి శ్రీనివాసరావు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ 716/2022

దార ప్రసాద్ .... వాది

వర్సెస్

నుతలపాటీ లింగయ్య ....ప్రతివాది

ప్రతివాది చిరునామా:

ప్రతివాది/నుతలపాటీ లింగయ్య తండ్రి నుతలపాటీ మస్తానయ్య, వయస్సు సుమారు 55సం॥లు, హిందూ, ప్రైవేటు ఎంప్లాయ్, ఆకవీడు గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 6వ తేదీ సెప్టెంబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:05.09.2023 **వాది తరుపు అడ్వకేట్స్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

వీధి కుక్కలను నియంత్రించండి

- 25వ డివిజన్లో బాలుడ్ని గాయపరిచిన పిచ్చికుక్క
- పరామర్శించిన జనసేన కార్పొరేటర్ మలగా రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో వీధి కుక్కలను నియంత్రించాలని జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ మున్సిపల్ యంత్రాంగానికి సూచించారు. మంగళవారం 25వ డివిజన్లోని ఓ బాలుడిపై వీధి కుక్క దాడి చేసింది. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మలగా రమేష్ వారి ఇంటికి వెళ్లి బాలుడిని పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మలగా మాట్లాడుతూ ఒంగోలు నగరంలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువయ్యిందన్నారు. బాటసారులు, చిన్నారులు, మహిళలపై విరుచుపడుతూ గాయపరుస్తున్నాయి. వేరే జిల్లాల్లో కుక్కల దాడుల్లో పసికందుల ప్రాణాలుపోయిన సందర్భాలు కోకొల్లలు. అలాంటి పరిస్థితి ఒంగోలు నగరంలో రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. ఇప్పటికైనా స్పందించి ఒంగోలు నగరంలో సంచరించే వీధి, పిచ్చి కుక్కలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మలగా రమేష్ సూచించారు.

పిచ్చికుక్క దాడిలో గాయపడిన చిన్నారి

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని బొట్లపాలెం గ్రామంలో గంగిరెడ్డి రోశిరెడ్డి(75) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన కుమారుడు బ్రహ్మారెడ్డి ఇటీవల ఎస్సి మహిళపై దాడి చేసిన కేసులో జైలులో ఉన్నారు. దీంతో మానసికంగా బాధలు భరించలేక ఉరేసుకున్నట్లు బంధువులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

భార్యాభర్తలతో పాటు కుమారుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని దరిమడుగు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 565పై మంగళవారం సాయంత్రం జరిగింది. అందిన వివరాల ప్రకారం ఎర్రగొండపాలెం మండలం పెద్ద గుడిపాడు గ్రామానికి చెందిన వైదన మస్తాన్ తన భార్య వైదన రూత్ మేరీలతో పాటు కుమారుడు జమిత్రియలతో కలిసి స్వగ్రామం పెద్ద గుడిపాడు నుంచి తన ద్విచక్ర వాహనంపై మార్కాపురం బయలుదేరారు. ఈ క్రమంలో సరిగ్గా ప్రమాద స్థలి వద్దకు రాగానే మార్కాపురం నుంచి దోర్నాల వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మస్తాన్‌కు ఎడమ కాలు, ఎడమ చేతి వేలు విరిగిపోయింది. మస్తాన్ భార్య రూతు మేరికి రెండు కాళ్లు విరిగిపోగా, కుమారుడు జమిత్రియకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించిన వైద్యులు అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు క్షేమంగా ఉన్నారు. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం గ్రామీణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐఎం వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

గాయపడిన మహిళ

తీవ్రంగా గాయపడిన తండ్రీ కొడుకులు

ప్రమాదంలో దెబ్బతిన్న కారు
(ఇన్‌సెట్‌లో) చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

కారు, ఆటో ఢీ.. ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని రంగన్నపాలెం మలుపు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కారును ఆటో ఢీ కొనడంతో కారులో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఒకరు పుల్లలచెరువు-వన్ వీఆర్వో బోగు వెంకట సుబ్బయ్య. ఈయన బదిలీలలో భాగంగా దోర్నాల మండలం నుంచి ఎనిమిది నెలల క్రితం పుల్లలచెరువు వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు. మరొకరు కొమరోలు గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. కారు, ఆటో ఢీకొనడంతో కారు స్టీరింగ్ గుండెకు బలంగా తగలడంతో విఆర్ఓ వెంకట సుబ్బయ్యకు ఛాతీనొప్పి వచ్చింది. ఆయనను పల్నాడు జిల్లా నరసరావుపేట హాస్పటల్‌కు తరలించారు.

కాలువలో మహిళ మృతదేహం

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం తుమ్మలపల్లి పంచాయతీ పరిధిలో పెరలి తిమ్మరాజు కాలువలో సుమారు 55 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైందని కర్లపాలెం ఎస్ఐ శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తిమ్మరాజు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం కొట్టుకువచ్చిందని సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కాలువలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు 9440900870 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

కాశింవలి మృతదేహం

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-రాచర్ల

వాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రాచర్ల మండలం చోళవీడు, అక్కపల్లె గ్రామాల మధ్యగల లోతోగు వాగులో సోమవారం గల్లంతైన కూరగాయల వ్యాపారి షేక్ మహమ్మద్ కాసింవలి కోసం రోజంతా రాచర్ల పోలీసులు గాలించారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి, చీకటి పడడంతో మరుసటి రోజు మంగళవారం ఉదయం రెస్క్యూ ఆపరేషన్‌ను కొనసాగించారు. షేక్ మహమ్మద్ కాశింవలి(42) మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. ఆయన స్వగ్రామం గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామం. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మట్టి పెళ్లలు విరిగిపడి కూలీ మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు ● రైల్వే కేబుల్ కోసం గుంట తీస్తుండగా ఘటన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మన్నేరు బ్రిడ్జి వద్ద రైల్వే కేబుల్ కోసం గుంటలు తీస్తూ ఆ గుంటల మట్టి పెళ్లలు విరిగి మట్టిపడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలైన సంఘటన మంగళవారం జరిగింది. రైల్వే కేబుల్ కోసం గుడ్లూరు మండలం పాజర్ల నుంచి మట్టి పని చేసేందుకు కూలీలు వచ్చారు. ఆ మట్టి పెళ్లలు విరిగి పాజర్లకు చెందిన చిత్తారి నాగయ్య(50) అనే వ్యక్తి ఆ గుంటలో పడి అక్కడికక్కడే మతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఉమ్మడిపోలు మాల్యాద్రి కాకర్లపూడి సుబ్బరాజు తీవ్ర గాయాలు కావడంతో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ టి శ్రీరామ్ సందర్శించి గుంటల్లో ఉన్న నాగయ్య మృతదేహాన్ని జెసిబి సహకారంతో బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గుంటలో పూడిపోయి ఉన్న వ్యక్తి

నక్సల్స్ పేరుతో బెదిరింపులు

(మొదటిపేజీ తరువాయి)

కుంచాలవారిపాలెం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితులు అనంతపురం నుండి వస్తూ మార్గమధ్యలో తెలంగాణ పరిధిలోని మిర్యాలగూడలో తక్కువ ధరకు వస్తున్నాయని, వాటిని మన రాష్ట్రంలో అధిక ధరకు విక్రయించుకోవచ్చునని ఆశపడి 70 క్వార్టర్ బాటిళ్లను కొనుగోలు చేసి తీసుకువస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. మొత్తం ఆరుగురు నిందితులకు గానూ నీలకంఠం వెంకటరమణ, పిట్టు శివారెడ్డి, షేక్ సుల్తాన్ భాష, పంది రాంబాబు, పోతర్లంక దుర్గారావును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు. అనంతపురానికి చెందిన మరొక నిందితుడు రాజా రమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు ఉపయోగించిన స్కార్పియో కారును స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ ఎ.శివశంకర్, ఎస్ఐ వై.సురేష్ పాల్గొన్నారు.

పాలకపక్షంలో కొనసాగుతున్న అనిశ్చితి

(మొదటిపేజీ తరువాయి)

మాగుంటతో పాటు సీనియర్ నేత కరణం బలరాంతోనూ కలిసి వ్యూహాత్మకంగా నడుస్తున్నారు. ఇక్కడ రెండు గ్రూపులుగా నేతలు చీలారనేదీ స్పష్టంగా కనిపిస్తోంది. పాలకపక్షంలో ఆధిపత్యం కోసం పోరు సాగుతోంది. ఇక్కడున్న పరిస్థితులను చక్కదిద్దేందుకు పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులైన విజయసాయిరెడ్డి జిల్లా పర్యటన ఖరారై మళ్లీ రద్దయింది. కారణాలు తెలియలేదు. ఇక్కడ కొన్ని విషయాలపై స్పష్టత రానందునే ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారనే చర్చ సాగుతోంది. బాలినేనికి జిల్లా బాధ్యతలపైనా, జిల్లాలో పార్టీలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా పూర్తి స్వేచ్ఛ విషయంలోనూ ఇంకా స్పష్టత రాలేదు. సిఎం జగన్ ఏ నిర్ణయం తీసుకోలేదు. పార్లమెంటు సీటుపైనా సందిగ్ధం నడుస్తోంది. దీన్ని మాగుంటకే కేటాయిస్తారా? లేక కుటుంబంలో సిఫార్సుల మేరకు విక్రాంత్‌రెడ్డికి కేటాయిస్తారా? అనేదీ తేలాల్సి ఉంది. వీటితో పాటు చాలా నియోజకవర్గాల్లో అసెంబ్లీ టిక్కెట్ల వ్యవహారం కూడా స్పష్టత లేదు. టిక్కెట్లపై సిట్టింగుల్లోనే ధీమా లేదు. తమ గోడు ఎవరి వద్ద వినిపించుకోవాలో కూడా తెలియక కొందరు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు తలలు పట్టుకుంటున్నారు. పోటాపోటీగా టిక్కెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుండగానే ఆశావహులు కొందరు రాజకీయ వ్యూహాలు నడుపుతున్నారు. ఈ వ్యవహారాలపైనా జిల్లా నేతలు ఎటూ తేల్చడం లేదంటున్నారు. ఈ పరిణామాలు అధిష్టానానికి సవాలుగానే మారాయి. ఇవన్నీ తేలే వరకూ పార్టీలో ఉన్న అనిశ్చితి వీడే పరిస్థితి కూడా లేదంటున్నారు.

నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No.45/2019

ఉప్పుటూరి బ్రహ్మయ్య - పిటిషనర్

Vs

బూర్సు రమణమ్మ
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
(R1) **బూర్సు రమణమ్మ, భర్త శ్రీను,** పొన్నలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై ఐ.పి. నెంబరులో పిటిషనరు డిక్రీ పరిహారం నిమిత్తం నీ మీద మరికొందరి మీద ఐ.పి. దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కానీ, లేదా మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ సదరు ఐ.పి. ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే05-10-2023 దికి** వాయిదా వేయబడి యున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకోవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. లేనియెడల మీ పరోక్షమందు పై ఐ.పి.ని తీర్మానించెదరు.

వాయిదా తేది: 05-10-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు లాయరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 52/2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Jonnalagadda Haron Rao & Other
.... Opponents

To
1. Jonnalagadda Haron Rao S/o. Irmiya, Hindu, Aged about 29 year, Occ: SPF Constable R/o. Q.No. B/301 Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District
2. Gudipudi Vijay Raju S/o. Divid Raju, Hindu, Aged about 30 years, Occ: Constable R/o. H.No. 7-3021 Velpalam Town & Mandal Prakasham District
3. Thadamalla Meena Kumari, W/o.Balakrishna Hindu, Aged about 52 years, Occ:Sweeper in N.S Dam R/o. Q.No..C/38, Pylon Colony , Nagarjuna Sagar Village Peddavoora Mandal Nalgonda District
4. Kalimela Jagannadha Reddy ,S/o Appa Rao Hindu, Aged about 32 years, Occ: SPF Constable R/o.HNo 4-46Veduru Nagaram Addateegala Mandal East Godavari District

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

విద్యారంగంలో వినూత్న విప్లవం

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదాన సభలో కోన రఘుపతి ● జిల్లాలో 19 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-బాపట్ల

విద్యా రంగంలో వినూత్న విప్లవానికి ప్రభుత్వం నాంది పలికిందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బాపట్ల ఎమ్మెస్సార్ కల్యాణ మండపంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానకి హాజరైన కోన అధ్యక్షోపన్యాసం చేశారు. రఘుపతి మాట్లాడుతూ మానవ జీవన వికాసానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులేనన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కన్న కలలను సార్ధకం చేసే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కందాలపై ఉందన్నారు. విద్యా రంగంలో అనేక మార్పులతో జాతీయ స్థాయి విద్యను అందించాలని, మునుపెన్నడూ లేని విధంగా విద్యా విధానంలో సమూల మార్పులు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నేటి ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. ఏ రంగంలో రాణిస్తున్నా అందుకు చదువుల్లో గురువులు వేసిన పునాదులే కారణమన్నారు. సమాజానికి ఉపాధ్యాయులందిస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను జెసి గుర్తు చేసుకున్నారు.

డీఈఓ రామారావు మాట్లాడుతూ సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారన్నారు. లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అన్నారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటిచెప్పిన భారత రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రతి యేటా సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. అనంతరం జిల్లాలో ఎంపిక చేసిన 14 మంది ఉపాధ్యాయులను, అలాగే సెంటా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రాత పరీక్షలో జిల్లా స్థాయి విజేతలు 5 మంది, మొత్తంగా 19 మంది ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రం, మెమొంటోలు అందజేసి దుశ్శాలువలతో సత్కరించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారులు ఆర్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్ మహమ్మద్, మండల విద్యా శాఖ అధికారులు ఎస్ నిరంజన్, ప్రసాద్, పలు మండలాల ఎంఈఓలు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాపట్ల రూరల్:

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అని బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామ సర్పంచ్ గోరిజవోలు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి సర్పంచ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులు భావి భారత పౌరులను తీర్చిదిద్ది సమాజానికి బహుమానంగా అందిస్తారన్నారు. కావున ప్రతి ఒక్కరూ గురువులను గౌరవంగా భావించి వారికి ప్రేమ అభిమానాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఏవి నారాయణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో గురుపూజోత్సవం

బాపట్ల మండల పరిధిలోని నరసాయపాలెం గ్రామంలోని పమిడి అంకమ్మ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వినీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులు సరళ, ఆనంద కుమారిలకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రకటించిన ప్రశంసాపత్రాలను ప్రిన్సిపాల్ వినీత అందించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును సత్కరిస్తున్న టీచర్లు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-బల్లికురవ

బల్లికురవలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడి స్థాయి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు ఎందరో సమాజానికి ఆదర్శంగా నిలిచారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వై శ్రీనివాసరావును శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ కె హనుమంతరావు, ఉపాధ్యాయులు వెంకట్రావు, సంపతి శ్రీనివాసరావు, బొప్పూడి శ్రీనివాసరావు, గోలి శ్రీను, శ్రీకాంత్, నటరాజ, గంగవరపు సునీత, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

యూటీఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే విద్యారంగ పరిరక్షణకు పాటుపడాలని, మంచి ఉపాధ్యాయుడే మంచి కార్యకర్త కాగలడని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రజియా పేర్కొన్నారు. మండలంలో యూటీఎఫ్ కార్యకర్తలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ గ్రామస్థుల మన్ననలు పొందటం ముదాహవమని, అందుకు యూటీఎఫ్ సభ్యురాలిగా గర్వపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సి నాగులవరం ఉన్నత పాఠశాలలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో సీనియర్ కార్యకర్తలు అయిన హస్తి వీరాంజనేయులు, గుంటిమడుగు శ్రీనివాసులురాజులను యూటీఎఫ్ మండల శాఖ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు ఐ కొండయ్య, కోశాధికారి మానం శ్రీనివాసులు, షేక్ పాదుషా, సాంబశివరావు, జె వెంకటరావు, కె వెంకటేశ్వర్లు, డి నాగేశ్వరరావు, తిరుపతయ్య, బివిఎస్ రమేష్, గూడల రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ విశిష్టతను విశ్వవ్యాప్తం చేసిన సర్వేపల్లి

ప్రజాశక్తి-బాపట్ల

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ భారతీయ తత్వశాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. మంగళవారం సర్వేపల్లి 135వ జయంతి సందర్భంగా విద్యా వనరుల కేంద్రం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దారు సిద్దయ్య, న్యాయవాదులు జడ్ బాషా, భాస్కరరావు, ఎన్‌వి శివప్రసాద్, లింకన్, లక్ష్మి, నర్రా సాంబు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ రాజ్యలక్ష్మి

పీహెచ్‌సీని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌వో

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు పీహెచ్‌సిని డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ రాజ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, యాప్‌ల లో నమోదు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎంఎల్‌హెచ్‌పి లు పనిచేసే చోటనే నివాసం ఉండాలన్నారు. నెలలో మొదటి మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహిస్తారని ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు.

బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం

సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, హెచ్‌ఈవీ వెంకారెడ్డి, హెచ్‌వి పద్మావతి బదిలీపై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆనందమోహన్, జగదీష్, శ్రావణ్, శిరీష, వినీల చౌదరి, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మకర్తనంటూ.. దేవుడి భూములకు శఠగోపం

- వందలాది ఎకరాలకు వేలంపాటలు నిర్వహించని రాజకీయ నాయకుడు
- గ్రామస్తుల మూకుమ్మడి ఫిర్యాదుతో వెలుగు చూసిన భూ బాగోతం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

తామే ధర్మకర్తలమంటూ వందలాది ఎకరాల దేవుని మాన్యం భూములను ఆక్రమించి ఫినిషింగ్ వేసి బోర్‌లు ఏర్పాటు చేసి పంటలు పండించుకుంటున్న వైనంపై గ్రామస్తుల మూకుమ్మడి ఫిర్యాదుతో కొందరు స్వార్థపర రాజకీయ నాయకుల భూభాగోతం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం నల్లగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామంలో కొన్ని వందల సంవత్సరాల నాటి పురాతన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయానికి సుమారు 150 ఎకరాల దేవుని మన్యం భూములు ఉన్నాయి. ఇన్ని భూములు ఉన్నా స్వామి వారికి నిత్య ధూప దీప నైవేద్యం కరువైంది. తన భూములను ఆక్రమించిన రాజకీయ నాయకుల చెర నుంచి చెన్నకేశవుడికి విముక్తి లభించడం లేదు. ఇటీవల కాలంలో కొన్ని దశాబ్దాలుగా ఈ భూములకు తామే ధర్మకర్తలం అంటూ రామరాఘవరెడ్డి, కొండారెడ్డి, బాలభాస్కర్ రెడ్డి ఆక్రమించుకొని చుట్టూ కంచె వేసి బోర్లు నిర్మించి పంటలు పండిస్తూ ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు. వీరి అండదండలతో చెన్నకేశవ స్వామి గర్భగుడి సర్వేనెంబర్ 175 లోని ఎ.1-43 సెంట్ల భూమిని చిన్న గొల్లపల్లి గ్రామానికి మునసబు మరియు కరణం ట్రైన్ ఆఫీసర్‌గా ఉన్న సానికొమ్ము చెన్నారెడ్డి తన భార్య పేరు మీద మార్చుకున్నాడు. చిన్న గొల్లపల్లి సర్వే నెంబర్ 21 33.55 ఎకరాలు, 22లో 4.25, 168లో 8.82, 174లో 6.54, 179లో 1.62, 181లో 1.16, 183/2లో 5.23, 183/3లో 74 సెంట్లు, 159లో 19.80, 190/1లో 3.90, 190/2లో 3.79, 191లో 5.04, నల్లగండ్ల గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 155లో 12.83, పెద్ద గొల్లపల్లి గ్రామ ఇలాక సర్వే నెంబర్ 234/1లో 8.10, దొడ్డిచింతల గ్రామ సర్వేనెంబర్ 545/1లో 3.69 ఎకరాలు అన్యాక్రాంతమై ఇరువూరి వెంకటలక్ష్మమ్మ పేరుతో ఉంది. అదేవిధంగా వాలిచర్ల గ్రామ సర్వే నెంబర్ 246లో 8.15 ఎకరాలు కురువేముల

ఆలయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి

సీతారామయ్య పేరుతో అన్యాక్రాంతమైంది. ఇక అధికార పార్టీకి చెందినవారు దేవదాయ, ధర్మాదాయ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే సర్వే నెంబర్ 21లో ఉన్న 33.55, సర్వేనెంబర్ 153లోని 5.23 ఎకరాల భూములలో బోరు బావులు వేసి పంటలు పండిస్తున్నారు. భూముల విలువ రోజురోజుకు పెరుగుతుండడంతో పాటు ప్రభుత్వం వైపు నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ భూములన్నీ అన్యాక్రాంతమై తమ ఆధీనంలో పెట్టుకుని వంశపారంపర్య ధర్మకర్తగా భావిస్తున్న సానికొమ్ము చెన్నారెడ్డి కుమారులు రామరాఘవరెడ్డి, కొండారెడ్డి, బాల భాస్కర్‌రెడ్డి దోచుకుంటున్నారని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రతి ఏడాది మే నెలలో ఐదు రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. భక్తులు వచ్చి కానుకలు, వెండి ఆభరణాలు సమర్పిస్తుంటారు. వీటికి ఎటువంటి లెక్కపత్రాలు ఇప్పటికీ లేవు. దేవదాయ శాఖ అధికారుల వైపు నుంచి ఇటీవల కాలంలో వేలం పాటలు కూడా నిర్వహించడం లేదు. ఈ నేపథ్యంలో ఈ భూముల అన్యాక్రాంతంపై గ్రామస్తులు స్పందించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ-వార్డు సచివాలయ శాఖ
APGSWS AB 62738728
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, రెవెన్యూశాఖ, భూమి రికార్డుల కంప్యూటరీకరణ

1	175	1.43	0 / 1.43	పట్టా / 1.73	మెట్ట / లేదు	0	5	సానికొమ్ము రత్నమ్మ / చెన్నా రెడ్డి	సానికొమ్ము రత్నమ్మ / చెన్నా రెడ్డి	1.43 / అనువంశికము

Verified by G SAVITHRI DEVI
Certified By

గర్భగుడి భూమిని ధర్మకర్తల కుటుంబ సభ్యుల పేరుతో నమోదు చేసుకున్న 1బి

ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయగా జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గ్రామానికి వచ్చారు. ఆలయాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భూముల అన్యాక్రాంతం, తిరుణాల సందర్భంగా ధర్మకర్తల దోపిడీ పలు విషయాలపై అధికారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫోన్ ద్వారా రామ రాఘవరెడ్డిని సంప్రదించగా ఆయన పొంతనలేని సమాధానం చెప్పినట్టు తెలుస్తోంది. మీకు ధర్మకర్తల మండలి వారసత్వంగా వచ్చిన ఉత్తర్వులు కాపీ తీసుకొని కలవాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతా లేకుండా ఆలయ నిర్వహణ బాధ్యతలు చూడడం తప్పని హెచ్చరించారు. భూములకు వేలంపాటలు నిర్వహించకపోవడంపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములను వన్ బి అడంగల్‌లో మార్పు చేసిన ఫిర్యాదుపై తక్షణం ఆర్డీవో ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ ఆన్‌లైన్ రికార్డుల్లో దేవుడి పేరు లేకపోతే వెంటనే దేవుడి పేరు చేర్చాలని కోరుతూ అధికారులకు సిఫారసు చేయాలని సూచించారు.

త్రిపురాంతకంపై పాలకుల శీతకన్ను

- కానరాని అభివృద్ధి
- పట్టించుకోని పాలకులు
- ప్రజలకు తప్పని అవస్థలు

గుంతలమయంగా మారిన ముడివేముల రహదారి

పల్లెలకు వెళ్లని పల్లెవెలుగు బస్సు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలం వైసిపికి పట్టు కొమ్మలాంటిది. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని విమర్శించిన స్థానిక యర్రగొండ పాలెం ఎమ్మెల్యే, మంత్రి ఆదిమూలపు సురేష్ తాను అధికారంలోకి వచ్చిన తరువాత త్రిపురాంతకం మండల అభివృద్ధిని విస్మరించారని మండల ప్రజలు బాహాటంగానే చర్చించుకుం టున్నారు. స్థానిక బాల త్రిపుర సుందరీ దేవి ఆలయాలకు వెళ్లే రహదారిలో సాగర్ కెనాల్‌పై భక్తుల సౌకర్యార్థం నూతనంగా బ్రిడ్జి నిర్మిస్తామని గత నాలుగు సంవత్సరాల నుంచి చెప్పుకుంటూ వస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఆ బ్రిడ్జి నిర్మాణం జరిగిన దాఖలాలు లేవని భక్తులు విమర్శిస్తున్నారు. మండలంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆర్అండ్‌బి రహదారులు గత నాలుగు సంవత్సరాల నుంచి ఏ ఒక్క రోడ్డును కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. మండల వ్యాప్తంగా ఉన్న ఏ ఒక్క గ్రామానికి కూడా ఆర్‌టిసి బస్సును నడిపిన దాఖలాలు లేవని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. త్రిపురాంతకం మండలం మీదుగా ప్రతిరోజూ డీలక్స్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ వివిధ రకాల 70కి పైగా బస్సులు నడుస్తున్న బస్సులన్నీ ఆర్‌టిసి ప్రాంగణం లోకి రావడం లేదని, దీనిపై ఏ ఒక్క స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గతంలో మండలంలోని గణపవరం, ఎండూరివారిపాలెం మీదుగా సంగంతండాకు ఆర్‌టిసి బస్సు సర్వీసు ఉండేది. ప్రస్తుతం ఆ రోడ్డు బాగా లేదన్న నెపంతో సంగంతండా బస్సు సర్వీసును రద్దు చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంకణాలపల్లె, ఒడ్డుపాలెం, పాపర్లపాలెం, పాతముడివేముల, కొత్తముడివేముల గ్రామాలకు అసలు బస్సు సౌకర్యమే లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. హైదరాబాదుకు ప్రయాణికులు ఎక్కువగా వెళుతున్నందున త్రిపురాంతకం నుంచి హైదరాబాదుకు ఆర్‌టిసి బస్సును ఏర్పాటు చేయాలనే డిమాండ్లు వినపడుతున్నాయి. త్రిపురాంతకం ప్రాథమిక వైద్యశాలను 30 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ నీటిమూటగానే మిగిలిపోయింది. మండలంలోని వెల్లంపల్లి వద్ద నిర్మించ తలపెట్టిన వంతెన అసంపూర్తిగానే మిగిలి పోయింది. గత ప్రభుత్వం హయాంలో మంజూరైన చిన్నపాటి పరిశ్రమ యైన వుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పక్క నియోజకవర్గానికి తరలించుకుపోతుంటే స్థానిక నాయకులు చూస్తున్నారు తప్ప దానిని నిలువరించలేకపోయారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. అప్పట్లో ముడివేముల గుండ్లకమ్మ వద్ద 30 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రతిపాదనలు పంపిన ప్పటికీ దానిని మంజూరు చేయించడంలో స్థానిక మంత్రి ఆదిమూలపు సురేష్ చొరవ చూపకపోవడంతో స్థానిక రైతాంగం తీరని నష్టాన్ని చవి చూస్తోందని వారు భావిస్తు న్నారు. ఇప్పటికైనా మంత్రితో పాటు మండల నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-మార్కాపురం

మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మానవత సంస్థ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి అధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ సాయి లక్ష్మి, స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ భానును సత్కరించారు. స్థానిక శ్రీసాయి చైతన్య హైస్కూల్‌లోఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ యం.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.

రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెన్నా నాగార్జునరెడ్డి, సింధుజ, సిఐ ఎం.భీమానాయక్, రూరల్ ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు. **టంగుటూరు :** స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ వీరాంజనేయులు, ఎఓ రమణబాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్ రూప ఆకాష్, డబ్ల్యుఇసి కన్వీనర్ వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ అని టంగుటూరు శరత్ శాతవాహన విద్యాలయం డైరెక్టర్ కల్పన, కరస్పాండెంట్ రావూరి సతీష్‌బాబు తెలిపారు. స్థానిక శరత్ శాతవాహన విద్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి, టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు.

వెలిగండ్లలో ఉపాధ్యాయులకు సన్మానం

పామూరులో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి

ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సహచర ఉపాధ్యాయులు హెచ్ఎం శ్రీధర్‌కు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కసుకుర్తి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. **వెలిగండ్ల :** వెలిగండ్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (సిపి)లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, దయాకర్‌బాబు, జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాఘవ, గణిత ఉపాధ్యాయులు వెంకటరామయ్య, గోకులం పాఠశాల ఉపాధ్యాయులు పివిఎన్.రవికుమార్‌ను ఎంఇఒ దాస్‌ప్రసాద్. సర్పంచి టి. సురేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. అనంతరం ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి జంతుశాస్త్ర విభాగంలో పిహెచ్‌డి అందుకున్న కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కెవి. సుబ్బారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. **దర్శి :** స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ ఎంఇఒ కాకర్ల రఘురామయ్య ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. తాళ్ళూరులో ఎబిసి స్కూల్‌లో ఎంఇఒ సుబ్బయ్య అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **పొదిలి :** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో గీతాంజలి స్కూల్ చైర్‌పర్సన్, కరస్పాండెంట్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, స్కూల్ డైరెక్టర్లు ప్రజ్వల, దుర్గా ప్రసాద్ అలేఖ్య, స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంతి పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు స్కూల్ కరస్పాండెంట్ నారాయణను ఘనంగా సత్కరించారు. శ్రీ రాఘవేంద్ర ఉన్నతపాఠశాలలో కరస్పాండెంట్, ప్రైవేటు పాఠశాలల సంఘం మాజీ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డిని ఉపాధ్యాయులు సత్కరించారు. సాయి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ భరత్, మాంటిస్సోరిలో కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సన్ షైన్ పాఠశాలలలో కరస్పాండెంట్ సూరా వెంకటేశ్వర రెడ్డి, మహర్షిలో సురేష్, భరత్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. **కొనకనమిట్ల :** మండల పరిధజలోని సిద్ధవరం ఎఎ పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయుడు కిలారి వెలుగొండయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నాసర్‌మహమ్మద్, సిబ్బంది సన్మించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి, డాక్టర్ షేక్, జి.మస్తాన్, గోనె శ్రీనివాసులు పాల్గొన్నారు. **పామూరు :**గస్థానిక కస్తూరిబా విద్యాయలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సృజన, ఉపాధ్యాయులు, విద్యార్థు తదితరులు పాల్గొన్నారు.**పెద్దదోర్నాల :** పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ పి. మస్తాన్ నాయక్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మా పద్మజ, సర్పంచి చిత్తూరి హారిక, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు అబ్దుల్ మజిద్, అమ్మిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపా ధ్యాయులు నారాయణరెడ్డి, మహాంద నాయక్, చిమట కాశీ రాములు, నీలురి కాశయ్య, మత్తు నాగేశ్వరరావు, ఎలియాజెత్ సుధాకర్ సన్నిధి కిశోర్ కిరణ్ కుమార్, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లలితకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని గురిజేపల్లి ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న శాసనాల లలిత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ఒంగోలులో మంగళవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతులుగా మీదుగా లలిత ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి, డిఇఒ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని రామచంద్రాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపిక య్యాడు. మంగళవారం ఒంగోలులో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో మంత్రి ఆదిమూలపుసురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ చేతుల మీదుగా వెంకటేశ్వర్లు అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి సుబ్బారావు, ఒంగోలు మేయర్ సుజాత ,చీమకుర్తి జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

భాస్కర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని విజయనగర్ కాలనీకి చెందిన గుంటగాని భాస్కర్‌కు మర్రిపూడి మండలం తంగెళ్ళల్లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఆయన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యాడు. ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ వార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

నాగరాజుకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి- పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ నాగరాజు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. మంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా అవార్డు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మక్బుల్ హుస్సేన్ తెలిపారు. అనంతరం గురు పూజోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని స్మరించుకుంటూ ఉపాధ్యాయునిగా, రాష్ట్రపతిగా అందించిన రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ విజయబాబు, కె.ప్రతాప్, జయసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాధా కృష్ణుల వేషధారణలో చిన్నారులు

ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక ముంగమూరు రోడ్డులోని శ్రీచైతన్య స్కూల్‌లో మంగళవారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేష ధారణలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు... కానీ స్థలం ఎక్కడ?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పేదలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకూ ఊళ్లే కడుతున్నామంటూ జగనన్న ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది. అయితే పేదలకు కేటాయించిన నివేశన స్థలాలలో సాంకేతిక లోపాలు నెలకొన్నాయి. ప్రతి ఏటా అర్హులైన లబ్ధిదారులకు నివేశన స్థలాలు కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పి నాలుగేళ్లు గడిచింది. తొలి విడతలో పట్టాలు ఇచ్చారు. రెండో విడతలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించారు. వారికీ నివేశన స్థలాల పట్టాలను ఇచ్చారే తప్ప స్థలం చూపలేదు. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మాత్రం లబ్ధిదారులు పొందిన ప్రయోజనాల్లో ఇళ్ల స్థలానికి సంబంధించిన అమౌంట్‌ను చూపిస్తున్నారు. స్థలం కేటాయించినట్లుగా ఆధార్ కార్డు కూడా లింకు చేసి ఉండటంతో భవిష్యత్తులో స్థలం కోసం

వివాదాస్పదంగా ఉన్న జగనన్న కాలనీ స్థలం

దరకాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా పోయింది. ఇచ్చిన పట్టాకు స్థలం చూపకుండా కొత్తగా స్థలం అడిగే అవకాశం లేకుండా చేశారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివాదాస్పద స్థలంలో పట్టా ఇవ్వడమే....

వివాదా స్పదమైన స్థలం అని తెలిసి కూడా అధికారులు స్థలాన్ని కొనుగోలు చేసి పేదలుకు అంటగట్టారని బట్టిప్రోలు గ్రామ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో రెండు ఎకరాల భూమిలో 107మంది నిరుపేద ఓసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఆ భూమిని అప్పటికే కౌలుకు సాగు చేస్తున్న రైతు తనకు కౌలు అగ్రిమెంట్ ద్వారా నమోదయి ఉందని కౌలు దారుడు అధికారులకు సూచించారు. భూ యజమాని నుండి ఆ భూమిని కొనుగోలుకు చేసుకోవడానికి మాట్లాడుకుని కొంత సొమ్మును అడ్వాన్స్‌గా కూడా చెల్లించానని, తన సమస్య పరిష్కరించి పేదల కోసం కొనుగోలు చేయాలని కౌలు దారుడు అధికారులకు విన్నవించాడు. అయినప్పటికీ రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదు. భూ యజమాని వద్ద ఉన్న పాస్ పుస్తకం, అడంగల్ ఆధారంగా భూ యజమాని బ్యాంకు కాతాలో ప్రభుత్వ సొమ్మును జమ చేశారు. విషయం తెలుసుకున్న కౌలుదారుడు తన వద్ద ఉన్న ఆధారాలతో కోర్టును ఆశ్రయించాడు. దీంతో ఆ రెండు ఎకరాల భూమి కోర్టు పరిధిలోకి వెళ్లింది. పట్టాల పొందిన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వ స్థలాలు కేటాయించి మూడేళ్లు గడిచింది. నేటికీ కోర్టు సమస్య తీరకపోవడంతో పట్టాలు పొందిన లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. లబ్ధిదారులు స్థల వ్యవహారంపై అధికారులు, ప్రజా ప్రతినిధులను అడిగితే కోర్టులో తేలుతుందని దాటవేస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. కోర్టులో పరిష్కారం కాకుంటే ప్రత్యామ్నయం చూపుతారా? లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తాహశీల్దారు వెంకటేశ్వర మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్నందున తామేమి చేయలేమన్నారు. త్వరలో పరిష్కారం కావచ్చునని ఆశ భావన వ్యక్తం చేశారు.

పనులు పరిశీలిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

పనులు పరిశీలించిన వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని మసీదు సెంటర్లో ప్రారంభించిన డ్రైనేజీ పనులను వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే పట్టణ ప్రధాన రహదారి కావడంతో నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. డ్రైనేజీ పైప్ లైన్ వేసేందుకు సిమెంట్ రోడ్డులో కటింగ్ మిషన్లతో కోసిన మార్కులను పరిశీలించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా డ్రైనేజీ పారుదలకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పైపుల నిర్మాణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

వరిపైరు పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

వరి పైరు పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కుంచాలవారిపాలెం, రాంబట్లవారిపాలెం గ్రామాల్లోని వరి పొలాలను బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల బృందం మంగళవారం పరిశీలించారు. వరి పైరు ప్రస్తుతం బాగున్నదని అన్నారు. అక్కడక్కడ ఆకు ముడత పురుగు ఆశించినట్లు గుర్తించారు. నివారణకు కొబ్బరి తాడు గాని, ముళ్ళ కర్ర గాని, వరిపైరు పై లాగినట్లయితే ఆకుముడత పురుగులు పడిపోతాయని సూచించారు. చేలలో నీరు ఉన్నప్పుడు మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలని సూచించారు. ఆకు ముడత పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎకరానికి 6లీటర్ల వేప నూనె గాని, క్లోరి పైరిపాస్ 2.5ఎంఎల్ లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వనరుల కేంద్రం డిడిఏ విజయనిర్మల, డాక్టర్ ఎంసి ఓబయ్య, డాక్టర్ సురేఖ దేవి, ఎఒ టి బాలాజీ, గంగాధర్ పాల్గొన్నారు.

లెక్చరర్లకు వైద్యపరీక్షలు చేస్తున్న ఎండోలైఫ్ హాస్పిటల్ సిబ్బంది

సెయింట్ ఆన్స్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు కళాశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఆరోగ్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు ప్రారంభించారు. గుంటూరు ఎండో లైఫ్ హాస్పటల్ సహకారంతో ఆరోగ్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. హాస్పిటల్ వైద్యులు సాయి బాబు తమ సిబ్బందితో వైద్యపరీక్షలు చేశారు. 200మంది అధ్యాపకులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎన్‌డి జ్యోతి స్వరూప్ పాల్గొన్నారు.

గురువులను సన్మానించిన కృష్ణమోహన్

ప్రజాశక్తి - కొల్లూరు

గురుపూజోత్సవం సందర్భంగా తోకలవానిపాలెం పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్స్, ఆయాలను సర్పంచ్ టి కృష్ణమోహన్ మంగళవారం సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి ప్రభు, ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, శ్యాంబాబు, అంగన్వాడీ టీచర్స్ కె భాగ్యమ్మ, టి శారద, పంచాయితీ గుమస్తా వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న సర్పంచి కృష్ణమోహన్

అగ్రిగోల్డ్ సమర శంఖారావం సభ

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ జింఖానా గ్రౌండ్లో సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని అసోసియేషన్ కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారానికి వచ్చిన ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారానికి వచ్చి నాలుగున్నరేళ్లయిన తమకు న్యాయం జరగలేదని అన్నారు. సిపిఐ ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ చేసిన పోరాట ఫలితంగా రూ.20వేలలోపు ఉన్న కొంతమంది బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ వేమూరు నియోజకవర్గం కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

శింగరకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంఖవరప్పాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సౌజన్యముతో రూ.5వేల విలువైన స్పోర్ట్స్ యూనిఫామ్స్, రూ.6వేల విలువైన అట్లాస్ పుస్తకాలు, మొత్తం రూ.11వేల విలువైన వస్తువులను మంగళవారం బహుకరించారు. పాఠశాల హెచ్ఎం సాయి నాగభూషమ్మ అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ శ్రీరామ చంద్ర మూర్తి చుట్టు పక్కల గ్రామాలలోని పాట శాలలకు ఎంతో సహాయం చేస్తున్నారని అన్నారు. విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయుడైన పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తిని ఘనంగా శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈకార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, దాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, రోటరీ సభ్యులు నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్కరాజు శ్రీనివాసరావు, కె పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న రోటరీ

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - రేపల్లె

రూ.కోటికిపైగా ఎంపి నిధులు ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తీసుకొచ్చినట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇండోర్ స్టేర్ స్టేడియం నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణానికి గత ప్రభుత్వంలో స్థానిక నాయకులు ఎన్నో ఆటంకాలు సృష్టించారని ఆరోపించారు. 2009లో తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు రేపల్లె తీర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం పాలిటెక్నిక్ కళాశాలను తీసుకవచ్చినట్లు తెలిపారు. కళాశాల భవన నిర్మాణాలకు నాబార్డ్ నుండి రూ.5కోట్ల రుణాలు మంజూరు చేయించానని చెప్పారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి భవన నిర్మాణాలు వదిలేశారని అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి ఉన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపి మోపిదేవి వెంకటరమణ

అంగనవాడీ కేంద్రంలో పీడీ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని బొబ్బేపల్లి ముస్లిం కాలనిలో అంగన్ వాడి కేంద్రాన్ని బాపట్ల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఉమాదేవి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముస్లిం కాలనీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న షేక్ నీలోఫర్ తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అదే గ్రామానికి చెందిన షేక్ రఫీ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విచారణ చేపట్టారు. విద్యార్థుల తల్లి తండ్రులు, గర్భవతులు, బాలింతలను స్పందనలో ఫిర్యాదు చేసిన రఫీని పిలిపించి విచారించారు. విద్యార్థుల పట్ల అంగనవాడీ కార్యకర్త నీలోఫర్ బాధ్యతగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి ఉమా దేవి మాట్లాడుతూ వ్యక్తి గత కక్ష్యలను దృష్టిలో పెట్టుకొని తప్పుడు ఫిర్యాదులు చేయవద్దని హెచ్చరించారు. విద్యార్థులపట్ల సిబ్బంది శ్రద్ధతో పనిచేయాలని చెప్పారు. సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ విచారణలో పర్చూరు ఇన్‌ఛార్జి సిడిపిఓ పి దీపాదేవి, మార్టూరు సెక్టార్ సూపర్ వైజర్ కె పద్మా, బొబ్బేపల్లి మహిళా పోలీస్ షేక్ రేష్మా పాల్గొన్నారు.

నిర్మించిన రెండు నెలలకే దెబ్బతిన్న కల్వర్టు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పనుల నిర్వహణలో నాణ్యత లోపం బయటపడింది. స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద నిర్మించిన కల్వర్టు నాణ్యత లోపంతో నిర్మించిన రెండు నెలలకే దెబ్బతినింది. స్టేట్ బ్యాంకు వద్ద భోగేశ్వరపేటకు వెళ్లే రహదారిలో మురుగునీటి పారుదలకు రూ.65వేలతో కల్వర్టు నిర్మించారు. దానిపై మ్యాన్ హెూల్ కూడా ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మ్యాన్ హెూలుపై మూత పగిలిపోయింది. వాహనాలు ప్రమాదానికి గురయ్యే విధంగా మారింది. కాంట్రాక్టర్, అధికారుల అవినీతి కారణంగానే నిర్మించిన రెండు నెలలకే పగిలిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గడిచిన రెండున్నరేళ్లలో చేసిన పనులలో ఇదే మొదటిది కావడం విశేషం. చేసిన ఈ ఒక్క పనిలో కూడా నాణ్యత లేకుండా చేయటం పట్ల ప్రజలు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా ఉండాల్సిన పనులు రెండు నెలలకె దెబ్బ తినడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో చేసే పనుల్లో నాణ్యత ఏమిటని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు జోక్యం చేసుకుని పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పగిలిన కల్వర్టును మరమ్మత్తులు చేయాలని రామచంద్రరావు కోరారు.

రెండు నెలలకే పగిలిపోయిన కల్వర్టు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

గురువులకు వందనం

ప్రజాశక్తి - పంగులూరు

శాస్త్రీయ ఆలోచనతో కూడిన చదువు నేర్చుకుంటే విద్యార్థులు ఏ రంగంలో అడుగుపెట్టిన తిరుగులేని విజయం సాధిస్తారని బూదవాడ జెడ్పి ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాల్వ సోమశేఖర్ అన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఆయన "ప్రజాశక్తి"తో మాట్లాడారు. విద్యార్థులకు శాస్త్రీయమైన ఆలోచనలను రేకెత్తించే విధంగా బోధించడం వల్ల తమ విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో బహుమతులు సాధించారని అన్నారు. పర్చూరు మండలం ఉప్పుటూరు కు చెందిన తాను 1995లో సెకండ్ గ్రేట్ టీచరుగా బల్లికురవ మండలం వైదన గ్రామంలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభిం చిన ఆయన పర్చూరు మండలం అడుసు మల్లి, చెరుకూరు, 2017నుండి బూదవాడ లో స్కూల్‌లో పనిచేస్తున్నారు.

ఇంకొల్లు రూరల్ : గురుపూజోత్సవం సందర్భంగా పూసపాడు ఎస్‌కెఎఎస్ హై స్కూలులో వి సుబ్బాయమ్మను పాఠశాల హెచ్‌ఎం కె శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ వివిఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయిని సుధారాణిని సత్కరించారు. హెచ్‌ఎం ఆర్ నాగేశ్వరి సభకు అధ్యక్షత వహించారు. ఆదర్శ హైస్కూలులో పాఠశాల కరస్పాం డెంట్ తోటకూర విజయభాస్కర్ సత్కరించారు. నివేదిత పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పోతినేని సుధాకర్ అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సోమశేఖర్‌ను సన్మానిస్తున్న కోన రఘుపతి

సభలో పాఠశాల చైర్మన్ గోరంట్ల సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ ఏరువ సుబ్బ రామిరెడ్డి గురుపూజోత్సవం గురించి, రాధాకృష్ణన్ జీవిత చరిత్ర వివరించారు.

అద్దంకి : బొమ్మనంపాడు జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్‌వి శ్రీనివాస మూర్తి అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు శృంగవరపు నాగేశ్వరరావును ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, కోవి శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పి శంకరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పి వెంకటరావు, కె హనుమంతరావు పాల్గొన్నారు.

రిటైర్డు లెక్చరర్ నాగమాంబకు సత్కారం

వేటపాలెం : విద్యార్థులను తీర్చిదిద్దే వ్యక్తులు ఉపాధ్యాయులని శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్ షేక్ అక్బర్ సర్దార్ అన్నారు. రిటైర్డ్ లెక్చరర్ నాగమాంబను ఘనంగా సత్కరించారు. స్కూల్ ఇన్చార్జి మల్లేశ్వరి,

నాంచారయ్యను సన్మానిస్తున్న దృశ్యం

టీచర్స్ నసీమా, నాగమణి, కీర్తన, సావిత్రి, రత్నకుమారి, కమలాకిరణ్, సువర్ణ, లత, నెహేమియా, తులసి, లక్ష్మీ, త్రివేణి పాల్గొన్నారు. బిబిహెచ్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రోటరీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పొగడదండ రవికుమార్, పి బాలసుబ్రమణ్యం, డోగుపర్తి బాలచంద్రమౌళి, పింజల రామలింగేశ్వరరావు, గుంటూరు పుష్పలత, పింజల వెంకటేశ్వరరావు, చేగుడి అశోక్ బాబులను విద్యా సంస్థల కార్యదర్శి లేళ్ల కృష్ణమూర్తి ఘనంగా సన్మానించారు. రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, రోటరీ కార్యదర్శి ఎవి సురేష్, రోటరీ సభ్యులు నున్న నాగేంద్రరావు, బండారు రాజేష్, బుద్ధి భద్రయ్య పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు, ఐఎస్‌టిఇ చాప్టర్ ఇన్చార్జి పివిఎస్ శర్మ, డైరెక్టర్ సిఎస్ రావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

పర్చూరు : కొమ్మర్నేనివారిపాలెం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన టీచర్స్ డే దినోత్సవం క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, ఎంఇఒ ఎంవి సత్యనారాయణ, పి వెంకట్రామయ్య, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సర్పంచి ఎం వెంకట సుబ్బయ్య, కె ఆంజనేయులు, పోలిశెట్టి చంద్రం పాల్గొన్నారు.

భట్టిప్రోలు : గురుపూజోత్సవం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు కొణతం నాంచారయ్యను టిఎం రావు ఉన్నత పాఠశాల 1976-77నాటి విద్యార్థులు సన్మానించారు. హైదరాబాదులో ఉన్న మరో రిటైర్డు టీచర్ ముద్దా లీల మోహన్‌రావును సన్మానించినట్లు పి శివరాం ప్రసాద్, కె కాంతారావు, గోపి, రమణ తెలిపారు.

చీరాల : ఉపాధ్యాయులను గౌరవప్రదంగా చూడాలని ఎస్ఎఆర్ఆర్ఎం పాఠశాల పూర్వ విద్యార్థి, పర్చూరు డీటీ ఉప్పలపాటి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం కె వీరాంజనేయులు, ఎలిమెంటరీ పాఠశాల హెచ్‌ఎం కె అంజిరెడ్డి, టీ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సురేష్ బాబు, రామిరెడ్డి, సుధారాణి, భవాని, మీన, అనూష, ప్రసన్న పాల్గొన్నారు. ఈపురుపాలెం విద్యాభారతీ స్మార్ట్ స్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ వీరయ్యతోపాటు ఉపాధ్యాయులను నిర్వాహకులు విజయ్ కృష్ణ సత్కరించారు.

అద్దంకి : స్థానిక బంగ్లా రోడ్డులోని భాష్యం ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ జివిఎస్ఆర్ శాస్త్రి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ2 బూదాటి సుధాకరరావు, హెచ్‌ఎం కాకాని కల్పన పాల్గొన్నారు.

పోలింగ్ బూతుల్లో సౌకర్యాల పరిశీలన

ప్రజాశక్తి - వేటపాలెం

పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ బూతులను సన్నద్ధం చేస్తున్నట్లు చీరాల ఆర్డీవో పి సరోజినీ తెలిపారు. మండలంలోని 69పోలింగ్ బూతులకు గాను నాయనపల్లి, పుల్లరిపాలెం తప్ప అన్నిటిని పరిశీలించారు. పోలింగ్ బూతుల లెవెల్‌లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వేటపాలెం, దేశాయిపేట, రామన్నపేట ప్రాంతాలలో పోలింగ్ బూతులలో వసతుల లేమిని గుర్తించామన్నారు. ఆయా బూతులలో ర్యాంపులు నిర్మించాలని తహశీల్దారు అశోకవర్ధన్‌ను ఆదేశించారు. వీల్ చైర్స్, వాకర్స్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న వేటపాలెం పోలింగ్ బూత్ వివరాలు సేకరించారు. మరుగుదొడ్లు, కరెంటు సౌకర్యం, ప్లగ్ పిన్నులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల సర్వేర్ సాయి ఉన్నారు.

టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు : కొండయ్య

ప్రజశక్తి - చీరాల

కరపత్రాల పంపిణీలో కొండయ్య

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని పేరాల 3వ వార్డ్ మసీదు సెంటర్ నుండి టిడిపి మిని మేఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రజలను అడిగి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, కాగిత మంగపతి, యాతం విజయ్, షేక్ మొహిద్దిన్, గంజి పురుషోత్తం, పులిపాటి శేఖర్ బాబు, కౌతరపు నాగేశ్వరి, షేక్ ఫర్వాన, గుద్దంటి శివలీల, గుంటి మల్లికార్జున, షేక్ అజీమ్, బోయిన శ్రీనివాసరావు, కౌతరపు జనార్ధనరావు, షేక్ రబ్బానీ పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలు అందజేసిన ఎంఇఒ

ధృవీకరణ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు భవిత కేంద్రం ద్వారా మంజూరైన సదరన్ ధృవీకరణ పత్రాలను ఎంఇఒ పులి లాజర్ చేతుల మీదగా అందజేశారు. భట్టిప్రోలు, అద్దేపల్లి, సూరేపల్లి గ్రామాలకు చెందిన 15మందికి ఐఈడి ఉపాధ్యాయులు మేరీ సౌజన్యంతో అందజేశారు. విద్యార్థుల విద్యతోపాటు వివిధ రకాల అవసరాలకు ఈ పత్రాలు ఉపయోగపడతాయని అన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి: రఘుపతి

ప్రజాశక్తి - కర్లపాలెం

తమ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ది జరిగిందని బాపట్ల ఎంఎల్‌ఎ కోన రఘుపతి అన్నారు. గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సిఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పదకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. సచివాలయం, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. బాపట్లని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక ప్రాజెక్టులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్యం అభివృద్ధికి నాడు నేడు పదకం ఎంతో ఉపయోగపడిందని అన్నారు. అంలాంటి వ్యక్తిని మరోసారి సిఎంగా గెలిపించుకోవాల్సిన

గడప గడపకు కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కోన రఘుపతి

అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్క లలిత కుమారి, ఎఎంసి చైర్మన్ సీతారామరెడ్డి, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, ఎంపీటీసీ ఆసిఫ్ అలీ, ఉప సర్పంచ్ పటాన్, కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్, నాయకులు ఏడుకొండలు, షంషీర్, బెనర్జీ పాల్గొన్నారు.

ముప్పవరం అంగనవాడీ కేంధ్రంలో పౌష్టికాహారం పంపిణీ

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - పంగులూరు

బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, కిషోరబాలికలు పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని ముప్పవరం అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ పద్మజ అన్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మహొూత్సవాల సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలకు, పుట్టిన బిడ్డలకు ఎంతో ఆరోగ్యమని అన్నారు. గర్భవతులు, బాలింతల కోసం ప్రభుత్వం పోషకాహారాలను అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారాన్ని తీసుకొని మంచి ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. పోషకాహారం తీసుకోవడం వలన పిల్లలు, కిషోరబాలికలు బలహీనతల నుండి బయటపడవచ్చని చెప్పారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బియ్యం, గుడ్లు, పాలు, ఆయిల్ కిట్స్ అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీలక్ష్మి, సంధ్యా, ప్రసన్న, శ్యామల పాల్గొన్నారు.

వేటపాలెం : అంగనవాడీ సూపర్వైజర్ లీలా ఆధ్వర్యంలో బుర్రయ్య కాలనీ, ఆమోదగిరిపట్నం పాఠశాలల్లో గర్భవతులు, బాలింతలు, తల్లులుకు వైఎస్సార్ కిట్, రైస్, పప్పు, ఆయిల్, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యూల, లక్ష్మి, నిర్మల, వర్ధిని పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై సూచనలు చేస్తున్న ఎస్ఐ రసూల్

ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ట్రాఫిక్ నియంత్రణపై ఎస్సై షేక్ నాయబ్ రసూల్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నియమ, నిబంధనలను పాటించకపోతే షాప్ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే అనేక మందికి అనేక సార్లు అవగాహనను కల్పించామని అన్నారు. అయినప్పటికీ పద్ధతి మార్చుకోకపోవడంతో కొంతమంది షాపులపై కేసు నమోదు చేసి పర్చూరు కోర్టుకు పంపించామని తెలిపారు. వారికి కోర్టు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. మళ్ళీ ఇలా జరిగితే భారీ పెనాల్టీ విధిస్తారని అన్నారు. ట్రాఫిక్‌కు అడ్డంగా వాహనాలు నిలపకుండా చూసుకోవాల్సిన బాధ్యత దుకాణ యజమానులదేనని సూచించారు.

'నీళ్లివ్వలేం..వరిసాగు చేయొద్దు'

ప్రజాశక్తి - పర్చూరు

కెడబ్ల్యుడి ఆయకట్టు పరిధిలో సాగునీళ్ల ఇవ్వలేమని, వరిపైరు సాగు చేయవద్దని వ్యవసాయాధికారి ఎస్ రామమోహన్‌రెడ్డి రైతులకు సూచించారు. వర్షాభావ పరిస్థితుల వలన కృష్ణ బేసిన్‌లోని నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో నీరు లేని కారణంతో వరి పంటకు నీరు ఇవ్వలేమని తెలిపారు. నీటి పారుదల అధికారులు ప్రకటించడాన్ని రైతులు గుర్తించాలని కోరారు. మండలంలోని వరి పంట సాగు చేసే గ్రామాల రైతులు, వరి నాట్లు వేయబోయే రైతులు వరి పంటను సాగు చేయవద్దని సూచించారు. ఈపాటికే సాగు చేసిన వరి రైతులకు కూడా పూర్తి స్థాయిలో నీళ్ల ఇవ్వలేమని చెప్పారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని తెలిపారు.

సిపిఎం నుండి గాలి వెంకట్రామిరెడ్డి బహిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు గాలి వెంకటరామిరెడ్డిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ ప్రకటించింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటరామిరెడ్డి పార్టీ పద్ధతులకు, పార్టీ నిబంధనావలికి భిన్నంగా వ్యవహరిస్తున్నందున, పలు సందర్భాల్లో సరిదిద్దే ప్రయత్నం చేసినా ఆయన వైఖరిలో మార్పు రానందున ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలియజేశారు.

ఒంగోలులో దామచర్ల రాజకీయ ప్రచారం

భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో వార్డుల్లో పర్యటనలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నగరంలో రాజకీయ ప్రచారం మొదలుపెట్టారు. లోకేష్ పాదయాత్ర తర్వాత మళ్లీ పార్టీ నుంచి భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిపక్ష నేతలకు పోటీగా వార్డుల్లో కార్యక్రమాలు చేపట్టేందుకు తెలుగుదేశం 'బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం నాడు జనార్ధన్ 31వ వార్డులో పర్యటించారు. డివిజన్‌లో కొత్తగా నిర్మించిన పోలేరమ్మ దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వార్డులో పర్యటించారు. తెలుగుదేశం అధికారంలోకి

దామచర్లకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

వస్తే కలిగే ప్రయోజనాలపై బాండ్‌రూపంలో పత్రాలను ప్రతి ఒక్కరికీ అందజేస్తూ ముందుకు సాగారు. జనం చెప్పే సమస్యలను విన్నారు. వార్డులో కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున జనార్ధన్ వెంట నడిచారు.

'ఒడా' వైస్ చైర్మన్‌గా సుబ్బారెడ్డి నియామకం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ(ఒడా) వైస్ చైర్మన్‌గా జివి.సుబ్బారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా ఉన్న నిరంజన్‌రెడ్డిని బదిలీ చేసింది. ఆయన స్థానంలో డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగి, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న సుబ్బారెడ్డిని ఒడా వైస్ చైర్మన్‌గా నియమించింది.

డ్వాక్రా మహిళలను మోసం చేసిన

మెప్మా ఆర్పీపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణంలో డ్వాక్రా మహిళల పేరుతో అక్రమంగా లోన్లు తీసుకొని.. మోసం చేసి పారిపోయిన మెప్మా ఆర్పీ, అప్పటి సిబ్బందిపై, ఆర్పీ కుటుంబసభ్యులపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అబ్దుల్‌రజాక్‌కి బాధితులందరూ ఐద్వా ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.

డ్వాక్రా సభ్యులకు మద్దతుగా వచ్చిన సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ పట్టణంలో ఒక ఆర్పీ మెప్మా సిబ్బంది, కుటుంబ సభ్యుల సహకారంతో కోటి రూపాయలకు పైగా దొంగ గ్రూపులతో అక్రమంగా లోన్లు పొంది బ్యాంకులకు కట్టకుం

ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న డ్వాక్రా సభ్యులు

డా పారిపోయిందన్నారు. మెప్మా జిల్లా పీడీకి ఫిర్యాదు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యపై మరో దఫా రేపల్లె మున్సిపల్ అధికారులు, అధికారపార్టీ ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళతామన్నారు.

టిటిడి చైర్మన్ భూమనకు సుధీర్ సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి తొలి సమావేశంలో మండలి సభ్యులు శిద్దా వీర వెంకట సుధీర్‌కుమార్ పాల్గొన్నారు. టిటిడి కొత్త ధర్మకర్తల మండలి తొలి సమావేశం టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగింది. సమావేశంలో టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

శ్రీవారిని దర్శించుకున్న శిద్దా సుధీర్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో సుధీర్ కుమార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. శ్రీ వారి దర్శనం అనంతరం


భూమనకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధీర్

టిటిడి అధికారులు రంగనాయక మండలంలో శిద్దా సుదీర్ కుమార్ దంపతులకు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలతో వేద ఆశీర్వాదాలు అందజేశారు. సుధీర్ కుమార్‌తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎమ్.శివరామ్, కరి పూర్ణచంద్, దేవకి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర, చలగండ్ల హనుమంతరావు ఉన్నారు.

భావిభారత నిర్మాణంలో

గురువులదే కీలకపాత్ర

- మంత్రి సురేష్
- ఘనంగా గురు పూజోత్సవం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విజ్ఞానం, నైతిక విలువలతో కూడిన భావి భారత నిర్మాణంలో గురువులదే కీలకపాత్ర అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్పందన హాలులో జిల్లా స్థాయి గురు పూజోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి విఎస్.సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కె. నాగార్జునరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి మంత్రి సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ విద్యాభ్యాసంతోనే సామాజికంగా, ఆర్థికంగా ముందడుగు వేయడం సాధ్యమవుతుందన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో రూ.60 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా విద్యారంగ బోధనలో సాంకేతిక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టడం, సబ్జెక్ట్ టీచర్ల నియామకం, ద్విభాషా (తెలుగు ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సరఫరా చేయడం, హైస్కూల్ విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేయడం, బైజూస్ పాఠ్యాంశాలను విద్యార్థులకు అందుబాటులోకి తేవడం వంటి విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని మంత్రి వివరించారు. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పెడుతున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడకుండా అమ్మఒడి, విద్యా కానుక, ఉన్నత స్థాయిలో విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టి పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో కొత్తగా మెడికల్ కాలేజీలను కూడా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సురేష్ తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా నాడు-నేడు పనులకు ప్రాధాన్యం ఇచ్చి పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించిందని గుర్తు చేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు మంచి నడవడికను నేర్పే గురువులే వారికి ప్రత్యక్ష దైవం అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతుల సునీత, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జునరెడ్డి మాట్లాడారు. భావిభారత పౌరులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని చెప్పారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన 53 మందిని ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ 'చల్లా' రాజీనామా

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు రాజీనామా చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన అనారోగ్యం కారణంగా రాజీనామా చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా సమావేశంలో ప్రవేశపెట్టారు. సమావేశం ఏకగ్రీవంగా చల్లా అంకులు రాజీనామాను ఆమోదించింది. వెంటనే వైస్ ఛైర్మన్ బాపతు

ఇన్‌ఛార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటరెడ్డి

వెంకటరెడ్డికి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్‌కె.ఫజులుల్లా మాట్లాడుతూ చల్లా అంకులు రాజీనామాను సమావేశం ఆమోదించిందని, కొత్త ఛైర్మన్ ఎన్నిక కోసం ఏపి మున్సిపల్ కమిషనర్ ఆఫ్ డైరక్టర్‌కు, ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అప్పటి వరకు వైస్ ఛైర్మన్ బాపతు వెంకటరెడ్డి ఇన్‌ఛార్జీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని వెల్లడించారు.

విఒఎల సమస్యలు పరిష్కరించండి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- డిఆర్‌డిఏ పీడీ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో విఒఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఎపి వెలుగు విఒఏ యానిమేటర్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ వెలుగు విఒఏ యానిమేటర్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్‌డిఏ పీడీ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని సంఘ జిల్లా అధ్యక్షురాలు ఎం.గంగాధర ప్రారంభించి మాట్లాడుతూ విఒఏలు సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విఒఏలకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విఒఏలు గతంలో పోరాడిన ఫలితంగా రూ.10 వేలు వేతనం జీవో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అనంతరం కాలపరిమితి సర్క్యులర్ తీసుకొచ్చి జిల్లాలో 1000 మందిని విఒఏలను తొలగించటం దుర్మార్గమన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విఒఏల సమస్యల పరిష్కరించాలని కోరారు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల ఇన్సూరెన్స్

ఒంగోలులో ర్యాలీ నిర్వహిస్తున్న విఒఎలు

సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలన్నారు. లోకో యాప్ వర్క్ కోసం 5జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని, 15 సంఘాలు ఉన్న వారికి పూర్తి వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి కోల్పోయిన వివోఏ లకు నష్టపరిహారం ఇవ్వాలని, వయస్సు, లింగం, చదువుతో సంబంధంలేకుండా తొలగింపులు ఆపాలన్నారు. ధర్నా కార్యక్రమంలో వివోఏ సంఘం జిల్లా నాయకులు డి మహేష్, పి.లక్ష్మి పద్మావతి, జెరీనా, కాశీరత్నం, అజిరాబి, మాధవి పాల్గొన్నారు.

బాపట్లలో పీడీ కార్యాలయం వద్ద ధర్నా

బాపట్ల: వివోఏల ఉపాధిని దెబ్బతీస్తే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు వివోఏలు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి అరుణ వర్ణ దుస్తులు ధరించి బాపట్ల చేరుకున్న వివోఏలతో బాపట్ల పాత బస్టాండ్ ప్రాంతం ఎరుపెక్కింది. అక్కడ జరిగిన సభను ఉద్దేశించి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి మాట్లాడారు. వివోఏల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. వివోఏలకు వివిధ పనులు చేయాలనే టార్గెట్లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. విఏఓలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావుకు అందజేశారు. పీడీ అర్జునరావు ధర్నానుద్దేశించి మాట్లాడుతూ సమస్యలను పరిష్కారానికి కషి చేస్తామన్నారు. టార్గెట్లు లేకుండా వెంటనే కిందిస్థాయికి సర్కిల్ పంపిస్తామన్నారు. ఎక్కడా వివోఏలను తొలగించబోమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు టీ.పుణ్యలక్ష్మి, జిల్లా కోశాధికారి జే.జ్యోతి, కష్ణకుమారి, పద్మజ, మహేశ్వరి, నాగమణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, ఎం.వసంతరావు, శరత్, సామేలు పాల్గొన్నారు.